రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665
# రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 127 | శుక్రవారం 13 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00
GUNTUR VOL-02 ISSUE - 127 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 FRIDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

## అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియా విమానం...

### విమానంలో 242 మంది ప్రయాణికులు!



అహ్మదాబాద్ : గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో గురువారం ఒక పెను విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఎయిరిండియాకు చెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో అదుపుతప్పి కూలిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ ఘటన స్థానిక మేఘాని నగర్ పరిధిలోని ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో జరిగినట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో 242 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరేందుకు సిద్ధమైన ఎయిరిండియా విమానం టేకాఫ్ ప్రక్రియలో ఉండగా ఈ దుర్ఘటన సంభవించింది. విమానం రన్‌వే పైనుంచి గాల్లోకి లేచే క్రమంలో సమీపంలోని చెట్టును బలంగా ఢీకొట్టినట్లు తెలుస్తోంది. దీంతో విమానం అదుపుతప్పి కూలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు కొందరు చెప్పినట్లు సమాచారం. ఈ ప్రమాద వార్త తెలియగానే విమానాశ్రయ అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విమానంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ప్రయాణికుల పరిస్థితి ఏంటి అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ దుర్ఘటనలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం ఎంతమేరకు జరిగిందనే వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. ఘటనకు గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రయాణికుల బంధువులు ఆందోళన చెందుతున్నారు.

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో మాట్లాడిన ప్రధాని మోదీ**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే, ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో గురువారం (జూన్ 12) ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద వివరాలు, సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. క్షేత్రస్థాయిలో సహాయక, పునరావాస కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేందుకు తాను తక్షణమే అహ్మదాబాద్‌కు బయలుదేరుతున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధానమంత్రి, ప్రమాద బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను వెంటనే అందించాలని మంత్రికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ప్రమాద విషయం తెలియగానే, అన్ని సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయని, సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. నగరంలోని మేఘాణి ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు కిలోమీటర్ల దూరం వరకు వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రమాద సమయంలో విమానంలో సుమారు 290 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం దాదాపు 300 మంది ప్రయాణికులను తీసుకెళ్లగల సామర్థ్యం కలది. లండన్‌కు సుదూర ప్రయాణం కావడంతో విమానంలో పూర్తిస్థాయిలో ఇంధనం నింపి ఉంది. ఈ కారణంగానే, విమానం కూలిపోయిన వెంటనే భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు, అగ్నిమాపక శకటాలు, అంబులెన్సులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. దట్టమైన పొగలు, మంటల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఈ ప్రమాదంలో ప్రాణనష్టానికి సంబంధించి ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు.

### ఎయిరిండియా విమాన ప్రమాదం...

## మృతుల కుటుంబాలకు భారీ పరిహారం ప్రకటించిన టాటా గ్రూప్



**అహ్మదాబాద్** :అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఎయిరిండియా యాజమాన్య సంస్థ టాటా గ్రూప్ అండగా నిలిచింది. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన టాటా గ్రూప్, మృతుల కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ప్రతి కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా, ఈ ప్రమాదంలో గాయపడిన వారి వైద్య ఖర్చులన్నింటినీ తామే భరిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎయిరిండియా ప్రమాద ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఈ బాధను మాటల్లో చెప్పలేకపోతున్నాం. ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని ఆయన అన్నారు. "ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ తరఫున రూ. 1 కోటి అందజేస్తాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. అంతేకాకుండా, బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ తన ప్రకటనలో వివరించారు.

### సుపరిపాలనలో మొదటి అడుగు...

## కీలక హామీ అమలు: సీఎం చంద్రబాబు



అమరావతి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.

**67 లక్షల మంది పిల్లలకు లబ్ధి**

'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ. 10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ. 1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ. 5,540 కోట్లు ఇస్తే, మేం రూ. 8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ. 3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**1వ తరగతి నుంచి ఇంటర్ వరకు..!**

ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథ పిల్లల విషయంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామని తెలిపారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 76 వేల మంది విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, సాంకేతిక కారణాలతో ఎవరికైనా సమస్య తలెత్తితే ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 30న తుది జాబితా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో బలహీన వర్గాలకే పెద్దపీట వేశామని, జనాభా సమతుల్యతలో ఇది ఒక ముందడుగు అని సీఎం అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి, దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగుచేస్తామని, కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర సంక్షేమ పథకాల అమలుపైనా ఆయన ప్రస్తావించారు.

## డిప్యూటీ సీఎంగా ఏడాది పూర్తి చేసుకున్న పవన్




**అమరావతి,:**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాత్ర రోజు రోజుకీ మరింత బలంగా, ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ముందుకు సాగుతోంది. డిప్యూటీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన పార్టీ ఓ ఆసక్తికరమైన ప్రత్యేక వీడియో సోషల్ మీడియాలో విడుదల చేసింది. "కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను" అనే వ్యాఖ్యతో ప్రారంభమయ్యే ఈ వీడియో ప్రస్తుతం పార్టీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.

**జనసేన పాలనలో సాధించిన విజయాలు:**

ఈ వీడియోలో పవన్ కల్యాణ్ నాయకత్వంలో గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను హైలైట్ చేశారు. ముఖ్యంగా ప్రతి ఇంటికీ మంచినీటి పంపిణీ, 55 గిరిజన గ్రామాలకు 39 కిలోమీటర్లు రోడ్లు వేయడం, కుంకీ ఏనుగులను కర్ణాటక నుంచి ఆంధ్రాకి తీసుకురావడం, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లకు సేఫ్టీ కిట్స్ అందించడం వంటి తదితర అంశాలను స్టేటస్ వీడియోలో చూపించారు.

**రాజకీయ ప్రస్థానంలో గేమ్ ఛేంజర్‌గా పవన్:**

పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్న ఈ ప్రత్యేక వీడియో, పవన్ ఒక సాధారణ రాజకీయ నేత స్థాయి నుంచి "గేమ్ ఛేంజర్"గా ఎలా ఎదిగారో కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. పిఠాపురంలో ఆయన సాధించిన తొలి ఎన్నికల విజయం ఆ ప్రాంతంలో పార్టీకి 100 శాతం స్ట్రైక్ రేట్ అందించిన తీరు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను ఆయన తిరగరాసిన విధానం వంటి అంశాలను వీడియోలో ప్రముఖంగా ప్రస్తావించారు. పవన్ కల్యాణ్ సహనం, పట్టుదల, వ్యూహాత్మక పొత్తుల ద్వారా జనసేనను రాష్ట్ర రాజకీయాల్లో అగ్రస్థానానికి చేర్చినట్లు వివరించారు.

**పార్టీ శ్రేణులకు స్ఫూర్తి ి ప్రజలకు భరోసా:**

ఈ వీడియో ద్వారా జనసేన పార్టీ తన శ్రేణులకు ఒక కొత్త ఉత్సాహాన్ని అందించడమే కాక, రాష్ట్ర ప్రజలకు తమ పాలన లక్ష్యాలను మరోసారి గుర్తు చేసింది. రాష్ట్ర అభివృద్ధికి, పారదర్శక పాలనకు తమ పార్టీ కట్టుబడి ఉందని ప్రజలకు గుర్తు చేయడమే లక్ష్యమని జనసేన పార్టీలు తెలిపాయి. పవన్ కల్యాణ్ ఇచ్చిన మాటను ఎలా నిలబెట్టుకున్నారో వీడియోలోని అంశాలతో వ్యాఖ్యాతలు చూశారు. సంకీర్ణ రాజకీయాల్లో తలెత్తే అంతర్గత విభేదాలను చాకచక్యంగా పరిష్కరిస్తూ, ఆయన ప్రదర్శించిన రాజకీయ జాతీయ పరిణతి ప్రధాని నరేంద్ర మోదీ వంటివారు, నటీనటుల ప్రశంసలు సైతం అందుకున్న విషయాలు చర్చనీయాంశం అయ్యాయి.

**ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు..:**

వచ్చే సంవత్సరాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పవన్ కల్యాణ్ కార్యాచరణ రూపొందించినట్లు జనసేన పార్టీ అధిష్టానవర్గాలు చెబుతున్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం: డీఎన్ఏ టెస్టులు చేశాకే మృతులను ప్రకటిస్తామన్న అమిత్ షా



అహ్మదాబాద్‌లో గురువారం చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన అహ్మదాబాద్‌కు చేరుకుని, ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రులలో పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విచారాన్ని నింపిందని తెలిపారు. క్షతగాత్రులను పరామర్శించిన సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, "ఈ ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది" అని తన ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారని ఆయన వెల్లడించారు. "విమాన ప్రమాదం నుంచి ఒకరు క్షేమంగా బయటపడినట్లు తెలిసింది. నేను అతడిని కలిశాను" అని అమిత్ షా తెలిపారు. మృతుల గుర్తింపు ప్రక్రియ గురించి వివరిస్తూ, "మృతుల గురించి తెలుసుకొనేందుకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నాం. డీఎన్ఏ టెస్టులు పూర్తి చేసి, నిర్ధారించుకున్న తర్వాతే మృతుల వివరాలను అధికారికంగా ప్రకటిస్తాం" అని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు.

# అగ్ని ప్రమాద వల్ల నష్టపోయిన పసుపు రైతులకు నష్టపరిహారం




గుంటూరు,జూన్ 12 ( రాయల్ జర్నలిజం) దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో సంభవించిన అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన పసుపు రైతులకు జూన్ నెల చివరి నాటికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్య, కో ఆపరేషన్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు , కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం చుట్టుగుంటలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం సమావేశం మందిరంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్య, కో ఆపరేషన్, పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , రాష్ట్ర వ్యవసాయ శాఖ ఇన్చార్జి కమిషనర్ సురేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తో కలిసి శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో నష్టం జరిగిన పసుపు రైతులకు పరిహారం అందజేతపై బాధిత రైతులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్య, కో ఆపరేషన్, పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ కి న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి ప్రమాద బీమా నగదు అన్ని వెంటనే మొదటి ప్రాధాన్యతగా కోల్డ్ స్టోరేజ్ లో పసుపు నిల్వచేసిన రైతులకు నగదు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఇన్సూరెన్స్ కంపెనీకి అవసరమైన అన్ని డాక్యుమెంట్లు అందించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలుమార్లు కేంద్ర మంత్రులు, జిల్లా యంత్రాంగం ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడటం జరిగిందని వారంలోపు ప్రమాద బీమాను కంపెనీ మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. మరో మారు కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు తోను, పెమ్మసాని చంద్రశేఖర్ తోను ఇన్సూరెన్స్ కంపెనీ సీఎండీతో మాట్లాడి త్వరలోనే భీమా నగదు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. భీమా పరిహారం నగదు మంజూరయ్యే నాటికి కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు 10-07-2024 తేదీన విజయవాడ లోని మార్క్ ఫెడ్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చేసుకొన్న ఒప్పంద ప్రకారం క్వింటా పసుపు కు రూ.7000/-ల (ఏడువేలు) చొప్పున బాధిత రైతులకు పరిహారం అందించేందుకు వీలుగా అవసరమైన నగదును సమకూర్చుకోవాలని ఆదేశించారు. బాధిత రైతులకు నష్టపరిహారంగా అందించే నగదు వివరాలను తెలియజేస్తూ స్లిప్పులను వెంటనే అందించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కోల్డ్ స్టోరేజ్ కి చెందిన హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకు ఖాతాలో బీమా పరిహార నగదు జమ అవుతున్నందున ముందుగానే సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిహారం నగదు జమ అవ్వగానే రైతులకు అందించే వీలుగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ప్రమాదవశాత్తు కోల్డ్ స్టోరేజీల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే సత్వరమే పరిహారం సొమ్ము బాధిత రైతులకు అందించేలా ఇన్సూరెన్స్ కంపెనీలు చర్యలు తీసుకోవాలన్నారు. కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదాలు అరికట్టేందుకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు సరుకులను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసినప్పుడు నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఇన్సూరెన్స్ లు చెల్లింపులు చేస్తే అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు నష్టపరిహారం అందించేందుకు వీలు ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు. భీమా నగదు పరిహారం అందిన వెంటనే జూన్ చివరి నాటికి ఖచ్చితంగా అగ్ని ప్రమాదం కారణంగా నష్టం జరిగిన 294 మంది పసుపు రైతులకు నష్టపరిహారం నగదు చెక్కులను అందిస్తామ న్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ లో అగ్ని పమాదం 2024 జనవరిలో జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్ని ప్రమాదం కారణంగా పసుపు పంట ను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు బీమా పరిహారాన్ని మంజూరు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. న్యూ ఇండియా ఎస్యూరెన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ సీఎండీ తో బీమా పరిహారం మంజూరు ప్రక్రియ పై గత సంవత్సరం కాలంగా 200 సార్లు సంప్రదించడం జరిగిందని, అవసరమైన 46 డాక్యుమెంట్లను అందించడం జరిగిందన్నారు. కంపెనీ సీఎండీతో బుధవారం కూడా మాట్లాడటం జరిగిందని బీమా పరిహారం నగదు వారం రోజుల్లో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదం వలన నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం అందించే వరకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ భీమా పరిహారం నగదు జమ అయిన వెంటనే బాధిత రైతులకు పంపిణీ చేసేందుకు వీలుగా ఇప్పటికే జాయింట్ అకౌంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. భాదిత రైతుల బ్యాంక్ అకౌంట్లకు నేరుగా పరిహారం నగదు జమ చేసేందుకు వీలుగా వారి బ్యాంక్ అకౌంట్ ల వివరాలను తీసుకోవడం జరిగిందన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో బీమా పరిహారం నగదు మంజూరుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాసులు, ఏడి రాజాబాబు,న్యూ ఇండియా ఎస్యూరెన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## బడి పిల్లలకు నేటి నుండి సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం

భీమవరంజూన్ 12: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నేడు విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వడ్డించిన రాష్ట్ర పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకములో భాగంగా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని గురువారం భీమవరం పట్టణంలోనీ పి.ఎస్.ఎం పురపాలక బాలికొన్నత పాఠశాలలో రాష్ట్ర పిఏసి చైర్మన్ మరియు భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బోర్ర గోపి మూర్తితో కలిసి ప్రారంభించారు. సన్న బియ్యంతో తయారుచేసిన వెజిటబుల్ ఫ్రైడ్ రైస్, బంగాళాదుంప కూర్మా, బాయిల్డ్ ఎగ్ ను విద్యార్థినులకు స్వయంగా వడ్డించడంతోపాటు, విద్యార్థినులతో కలిసి క్యూలో నిలబడి భోజనాన్ని పెట్టించుకోని, వారితో కలిసి సహపంక్తి భోజనం చేసి విద్యార్థినిలలో స్ఫూర్తిని నింపారు. భోజనం సమయంలో విద్యార్థినులతో పాలు విషయాలపై ముచ్చటించారు. గతంలో మధ్యాహ్నం భోజనం ఎలా ఉండేది, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, మెనూ ప్రకారం అందిస్తున్నారా, రుచికరంగా వండుతున్నారా అని పలు ప్రశ్నలు వేసి సమాధానం తెలుసుకున్నారు. రుచికరమైన మెనూతోపాటు ఈరోజు నుండి సన్న బియ్యం భోజనం తయారుచేసి అందించటం మీకు ఎలా ఉందని ప్రశ్నించారు. భోజనం చాలా బాగుందని, ఇంతకు ముందు అప్పుడప్పుడు ఇంటి దగ్గర నుండి భోజనం తెచ్చుకోవడం జరిగేదని, ఇకనుండి అందరం పాఠశాలలోనే భోజనం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సన్న బియ్యంతో తయారుచేసిన రుచికరమైన భోజనమును రాష్ట్రవ్యాప్తంగా డొక్క సీతమ్మ భోజనం పథకంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నేటి నుండి అందించడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాభ్యాసంతో పాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించడమే లక్ష్యమని అన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పౌష్టికాహార మెనూను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను ఈ రోజు జూన్ 12న తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యముగా మిడ్ డే మీల్స్ లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నేటి నుండి సన్నబియ్యంతో తయారు చేసిన అన్నమును పిల్లలకు వడ్డించడం జరుగుతుందని అన్నారు. ఇది నూతన కార్యక్రమమని, సంతోషించదగిన విషయం అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల ప్రకారం ప్రతి స్కూల్, హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో తయారుచేసిన భోజనమును పెట్టడం వలన ఇష్టముతో తినడం జరుగుతుందని, తద్వారా స్కూల్ డ్రాప్ ఔట్స్ కూడా తగ్గుతాయన్నారు. జిల్లాలోని 1,425 పాఠశాలల్లో, 75 వసతి గృహాల్లోని 82 వేల మంది విద్యార్థులకు ఫైన్ క్వాలిటీ రైస్ తో మెనూ ప్రకారం భోజనమును అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈరోజు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని ఘనంగా ప్రారంభించటం జరిగిందన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా స్కూల్ బ్యాగ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఎటువంటి ఫిర్యాదులు అందిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ బోర్ర గోపి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు సాయి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మెరగాని నారాయణమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డి. బి. ఆర్. సి. ఆధ్వర్యంలో విద్యా చైతన్య ప్రచార ఉద్యమం



బాపట్ల,జూన్ 12( రాయల్ జర్నలిజం): దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ %చీ%. శ్రీలత ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కాలనీ 3వ వార్డు లో విద్యా చైతన్య ప్రచార ఉద్యమం కార్యక్రమం నిర్వహించటం జరిగినది.రెల్లి కాలనీ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం లక్ష్మణ్ రావు గారు మాట్లాడుతూ ముఖ్య ఉద్దేశం వేసవి సెలవులు అనంతరం పిల్లలు బడి బాట పట్టాలని, ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలకు వెళ్లి చదువుకోవడం వలన ఇప్పుడు ఉన్న తమ స్థితిగతులను మార్చి మన భవిష్యత్తును నిర్ణయించేది చదువు ఒక్కటేనని కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా బడిబాట పట్టించి విద్యావంతులను చేయాలని తెలియజేశారు. డివిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్ కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఆధార్ కార్డులు లేని పిల్లలకు వెంటనే ఆధార్ ఇప్పించే ఏర్పాట్లు మన మున్సిపల్ కమిషనర్ గారు ఏర్పాటు చేశారని తెలియజేయడం జరిగినది. పిల్లలను మధ్యలో బడి మాన్పించి తల్లిదండ్రులు తమతో పిల్లలను పనులకు తీసుకువెళ్లడం సబబు కాదని అలా తీసుకు వెళ్ళటం వలన వారి చదువు మధ్యలో ఆగిపోయే అవకాశం ఉన్నది కనుక అలా పనులకు వేరే ప్రాంతాలకు వెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్స్ లో జాయిన్ చేయవలసినదిగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎ%శీ% లక్ష్మణరావు, పి ప్రసాద్, టీచర్ స్నేహలత, జ్ఞానేశ్వరి మరియు %ఎ%. కిరణ్ కుమార్ రాజీవ్ గాంధీ కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది



## ప్రజలు ప్లాస్టిక్ స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులు ఉపయోగించాలి



బాపట్ల,జూన్ 12( రాయల్ జర్నలిజం) బాపట్ల పురపాలక సంఘ పరిధిలో గురువారం మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాలతో పక్కా సమాచారంతో కోటా వారి వీధిలో గల గోడౌన్ నందు భారీగా నిల్వ ఉంచిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పారిశుద్ధ్య విభాగం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కనిపిస్తున్నప్పటికీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు.జీవో ఎమ్మెస్ నెంబర్ 80, 29 - 11 -2022 ను అనుసరించి దుకాణదారు ని ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడమే కాక వారిపై ప్రాసిక్యూషన్ కేసులు ఫైల్ చేయబడినని తెలియజేయడమైనది.ప్రజలు కూడా ప్లాస్టిక్ స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్.కరుణ, పురపాలక సంఘ సిబ్బంది

## విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



పర్చూరు,జూన్ 12( రాయల్ జర్నలిజం) గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం 1.43 గంటలకు అహ్మదాబాద్ వద్ద 825 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురై కుప్ప కూలడం దురదృష్టకరమన్నారు.విమాన ప్రమాద ఘటన హృదయ విదారకం మన్నారు. బాధితులకు ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.ఈ విమానంలో మొత్తం 242 మంది ప్రయాణిస్తుండగా అందులో 170 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సహాయక చర్యలు నిజంగా నిర్వహించాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ పార్టీ బురద చల్లే రాజకీయం: డీసీసీబి చైర్మన్ తుమ్మల



(పెద్దాపురం,
ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ పార్టీ బురద చల్లే రాజకీయం చేస్తుందని, కాకినాడ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు గురువారం పెద్దాపురం పట్టణం ఆసుపత్రి వీధిలో ఉన్న కమిటీ హాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఒక సంవత్సరం అయినా శుభ సందర్భంగా మాజీ కౌన్సిలర్ టిడిపి నాయకులు అత్తెం వీరభద్ర రావు ఆధ్వర్యంలో స్థానిక సాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్పా మరియు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబుకి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఓర్వ లేక వైసీపీ పార్టీ బురదజల్లే రాజకీయం చేస్తుందని మేము ఇస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు పక్కదారి పట్టించే విధంగా దుష్ప్రచారాలు చేస్తుందని మండి పడ్డారు. సంవత్సరకాలంలో పెద్దాపురం నియోజకవర్గంలో 100 కోట్లతో అభివృద్ధి చేశారు గతంలో 1000 కోట్లతో పెద్దాపురం నియోజకవర్గం లో అభివృద్ధి చేసింది మనకి కళ్ళకి కనిపిస్తుందని పెద్దాపురం నియోజకవర్గంలో గత వైసిపి పాలనలో ఒక్క అభివృద్ధి పనులు కూడా నోచుకోవడం ఎక్కడ చూడలేదని తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కనిపిస్తుందని తెలియజేశారు. అనంతరం సన్మానం నిర్వహించి వన్ ఇయర్ సెలబ్రేషన్స్ కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పెద్దాపురం 20వ వార్డు కౌన్సిలర్ ఓబిలి శెట్టి గుణేశ్వరరావు ,పెద్దాపురం జనసేన పార్టీ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ సామర్లకోట టౌన్ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి పెద్దాపురం జనసేన నాయకులు కటారి శ్రీను, లక్ష్మణ్ దివాకర్, అత్తెం రమేష్ అత్తెం రాజేష్, తూతిక రాజు, వంగళపూడి సతీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బడులు తెరిచిన రోజే విద్యార్థి మిత్ర కిట్లు పంపిణి



అనపర్తి : అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో యూపీ స్కూలు లో ప్రధానోపాధ్యాయులు చింతా గంగాధరం ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర విద్యాకిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గంగాధరం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెలగల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి, ఉచితంగా కల్పించడమే కాకుండా ఉచిత భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలకు ఏం అవసరం వచ్చినా అన్నివేళలా తాము ముందు ఉంటామని తెలియజేశారు. టిడిపి నాయకులు సబ్బెళ్ల రామారెడ్డి మాట్లాడుతూ తాను చిన్నతనంలో ఈ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని అప్పట్లో తమకు ప్రోత్సాహంగా తేతలి వెంకట రెడ్డి ప్రైజులు అందించే వారిని గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో తన తండ్రి పేరు మీద మొదటి,,ద్వితీయ బహుమతులు తాను వ్యక్తిగతంగా అందిస్తానని తెలిపారు. మొదటి బహుమతి 3000 రూపాయలు, రెండవ బహుమతి 2000 రూపాయలు అందిస్తానన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు ఎస్ సీతారామరెడ్డి, అమ్మిరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి గంగరాజు, పడాల చంటి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సి. హైచ్ నాగవల్లి, ఐ. వి రమణ, చింత ప్రసాద్ రెడ్డి,. శేషు కుమార్, . ముని రెడ్డి పాల్గొన్నారు.



# అభివృద్ధి యాత్రకు ఏడాది

- కష్టకాలం నుండి అభివృద్ధి బాటలోకి
- ఏడాదిలో అద్భుతమైన పురోగతి సాధించాం
- ప్రజల నమ్మకాన్ని... విశ్వాసాన్ని నిలబెట్టాం-
- రూ.200 కోట్లతో రాజమండ్రిలో అభివృద్ధి పనులు చేపట్టాం
- ఏడాది ప్రగతి వివరించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





రాజమహేంద్రవరం:
రాజమండ్రి నగరంలో ఏడాదిలో రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది సుపరిపాలన పూర్యయిన సందర్భంగా గురువారం మంజీరా ఫంక్షన్ హాలులో కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, నగర ప్రముఖులు, వ్యాపారులు, మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిలో తన అభివృద్ధి యాత్రను ప్రస్తావించారు. నగరాన్ని పర్యాటక, స్పోర్ట్స్, కల్చరల్, ఐటి హబ్ గా తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ప్రజలు తనను సుమారు 73 వేలకు పైగాభారీ ఓట్ల మెజారిటీతో గెలిపించినందుకు వారికి ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన చెప్పారు. మహిళల రక్షణకు మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం చేపట్టామని, బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లను అణచివేశామని, సారా విక్రయాలపై ఉక్కుపాదం మోపామని, చీకటిలో అల్లరి మూకల ఆగడాలు అరికట్టేందుకు రూ.98 లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తున్నామని ఆయన చెప్పారు. మహిళల స్వయం ఉపాధికి 20 మంది మహిళలకు రాపిడో బైక్ లో కోసం వడ్డీ లేని రుణాలు మంజూరు చేయించామని,500 మందికి కుట్టు శిక్షణ కార్యక్రమం ఇచ్చి మిషన్లు అందచేస్తామని ఆయన తెలిపారు. ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నామని, 30 పార్కులను సుందరీకరణ చేసేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపట్టామని, అవినీతి అరికట్టేందుకు కూటమి నాయకులతో కలిసి కృషి చేశామని ఇప్పుడు రోజు 1500 మంది ఓపీ సేవలు పొందుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. దాతల సహకారంతో, పేపరు మిల్లు సీఎస్ఆర్ ఫండ్స్ తో ఆధునిక పరికరాలు అందించామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 128 మందికి రూ.కోటి 75 లక్షలు అందించామని, త్వరలో 70 మందికి రూ. కోటి 30 లక్షలు ఇప్పిస్తామని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని, డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్టులు నిర్వహించామని, తన స్ఫూర్తితో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కొంతమంది ఎమ్మెల్యేలు వారి ప్రాంతంలో డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్టులు ఉచితంగా ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారునగరంలోని కోటిలింగాల పేట ముంపు సమస్య పరిష్కారానికి పేపరుమిల్లు సీఎస్ఆర్ నిధులతో చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. బీసీ వసతి గృహాల్లో మరుగుదొడ్ల మరమ్మతులు చేయించామని, 45వ వార్డులో కమ్యూనిటీ హాలు బాగు చేయిస్తున్నామని, సుమారు రూ. 3.80 కోట్ల సీఎస్సార్ నిధులు ఇంతవరకు తీసుకు వచ్చి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. నగరంలో 1000 చెట్లు నాటేందుకు చర్యలు చేపట్టామని, ఓఎన్జీసీ నుంచి రూ.15 లక్షలు సాధించగలిగానని వాటితో మరో కుట్టు శిక్షణ సెంటర్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. కూటమిలోని టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు సహకారంతో ఇవన్నీ పారదర్శకంగా చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభించామని, త్వరలో మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సహకారంతో అఖండ గోదావరి ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు. రాజమండ్రి ప్రజలకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని, తమ ఇంట్లో మేయరు, ఎమ్మెల్సీ, ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యేందుకు ఆశీస్సులు అందచేశారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాలువల పూడిక తీయిస్తున్నామని, దీనివల్ల వర్షం కురిసిన సమయంలో గంటలోపే రోడ్లమీద నీరు లాగేస్తోందని ఆయన అన్నారు. తప్పుచేస్తేసొంతపార్టీ వారిని కూడా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాస్, రెడ్డి మానేశ్వరరావు, బుడ్డిగ రాధా, వై శ్రీను, కురగంటి సతీష్, అడబాల రామకృష్ణ, బూరా రామచంద్రయ్య, జామి సత్యనారాయణ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారపూడి లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



మండపేట:ద్వారపూడి జిల్లా పరిషత్తు బాలిక ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు పాఠ్యపుస్తకాలు నోట్స్ లు బ్యాగులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కూటమి నాయకులు అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్న బియ్యం తో వండిన వంటకాలను విద్యార్థుల తో కలిసి కూటమి నాయకులు భోజనం చేశారు. రుచికరమైన భోజనం పౌష్టికాహారం నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గజ్జి వెంకటరమణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కంకటాల మురళీకృష్ణ, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు చింతా దొరబాబు, మానవతా సేవా సంస్థ అధ్యక్షులు పళ్ళ సన్యాసిరావు, గొనిశెట్టి వెంకన్న, నామాల విమలానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజరాజేశ్వరి, భ్రమరాంబ, ఉపాధ్యాయులు విద్యార్థులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులను అందజేసిన బత్తుల

సీతానగరం :మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన బత్తుల.వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సల అనంతరం సీఎంఆర్ఎఫ్ కి దరఖాస్తు చేసుకున్న వారికి రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫారసు మేరకు మంజూరైన 6 సీఎంఆర్ఎఫ్ చెక్కులను సీతానగరం మండలంలో కూనవరం -1, చిన్నకొండెపూడి-1, హుండీశ్వరపురం-2, బొబ్బిలంక-1, రఘుదేవపురం-1 గ్రామాలకు చెందిన వారికి మొత్తం 6 చెక్కులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి బాధితులకు అందజేశారు.కూనవరం గ్రామానికి చెందిన మెండురు గంగ భవాని కి రూ. 46500/- విలువైన చెక్కును అందజేశారు.చిన్నకొండెపూడి గ్రామానికి చెందిన బుద్ధరాజు వరలక్ష్మి కి రూ. 90000/- విలువైన చెక్కును అందజేశారు.హుండీశ్వరపురం గ్రామానికి చెందిన గుమ్మాల గంగరాజు కి రూ. 31049/- విలువైన చెక్కును అందజేశారు.హుండీశ్వరపురం గ్రామానికి చెందిన రాచూరి గీత కి రూ. 20525/- విలువైన చెక్కును అందజేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన చిట్టూరి శేషగిరిరావు కి రూ. 42115/- విలువైన చెక్కును అందజేశారు.బొబ్బిలంక గ్రామానికి చెందిన పెదపూడి అచ్యుతం కి రూ. 67939/- విలువైన చెక్కును .సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులను అందుకున్న బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు పై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం స్పందించాలి: చైర్ పర్సన్ రాణి



మండపేట:
రాష్ట్రం లో మహిళలపై జరుగుతున్నఅఘాయిత్యాలపై వైసిపి పోరాటం చేస్తుంటే దీనిపై స్పందించాల్సింది పోయి అప్పటి ప్రభుత్వం లో ఎన్ని జరిగాయి.ఇప్పుడెన్ని జరిగాయి అంటూ స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రశ్నించడం హాస్యాస్పంధంగా వుందని మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.రథం సెంటర్ లోని ఆమె కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 185 మంది మహిళలపై అత్యాచారాలు జరగ్గా, 14 మంది నీ కిరాతకంగా హత్య చేశారని తన వద్ద వున్న గణాంకాలు వివరించారు. ఇవన్నీ పోలీసు కేసులు నమోదు చేసినవని పేర్కొన్నారు. కేసులు నమోదు కాని ఘటనలు కోకొల్లు గా ఉన్నాయన్నారు. జగన్ హయంలో మహిళలకు భద్రత ఉండేదన్నారు. దిశ యాప్ ద్వారా అత్యవసర వేళల్లో పోలీస్ సాయం లభించి ఎందరో రక్షించబడే వారన్నారు. దిశ ను ఇపుడు తొలగించారని ఆరోపించారు. దిశ పేరు మార్చి యాప్ ను తక్షణమే అమలు లోనికి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. అఘాయిత్యాలు ఆ ప్రభుత్వం లో ఈ ప్రభుత్వంలో జరిగాయనేది వాస్తవమని కాగా కఠినంగా శిక్షలు అమలు చేసి మహిళలకు భద్రత కల్పించాలని మాత్రమే తను డిమాండ్ చేస్తున్నానని స్పష్టం చేశారు.జగన్ హయంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉండేదన్నారు. పుట్టిన నాటి నుండి చనిపోయే వరకు వివిధ పథకాలు నేరుగా అక్కా చెల్లెమ్మ ల ఖాతాల్లో పడేవన్నారు. ఇపుడా పరిస్థితి లేదని దుయ్యబట్టారు. లక్షలాది ఇళ్ల పట్టాలు మహిళల పేరిట ఇచ్చిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. 50 శాతం మహిళలకు రిజర్వేషను ఇచ్చారని గుర్తు చేశారు . కాగా సాక్షాత్తు హోం మంత్రి ఇలాకా లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఘటనల పై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటి కైన మహిళా భద్రత విషయం లో ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనిత లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పోరాటాలు చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎర్నేన ప్రభావతి,నాయుడు లక్ష్మీ సౌజన్య,నీలం దుర్గ,మొండి భవాని,మందపల్లి రవి కుమార్, వైస్సార్సీపీ నాయకులు యారమాటి వెంకన్నబాబు, శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం విచారకరం:వేగుళ్ళ లీలా కృష్ణ



మండపేట:
గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి గురువారం లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కూలిన ప్రమాద ఘటన ద్రిగ్భాంతికి గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్, మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. ప్రమాదంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.విమానంలో మొత్తం 242 మంది మృతి చెందటంతో పాటు విమానం కూలిన మెడికల్ కళాశాల విద్యార్థులు కూడా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో మృతుల కుటుంబాలకి అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ట్రాఫిక్ ఉల్లం'ఘనులు'.. హైదరాబాద్ పోలీస్ వాహనాలపై 17 వేల చలాన్లు పెండింగ్‌లో..

హైదరాబాద్: హైదరాబాద్‌లో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యులకు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తున్న పోలీసులు, తమ వాహనాలపై మాత్రం రూల్స్ పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. పోలీసు వాహనాలపై ఏకంగా రూ.కోటి రూపాయలకు పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా ఈ విషయం వెలుగులోకి రావడంతో దుమారం రేగుతోంది. దీనిపై ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే స్పందిందిచారు. ఆ వివరాలు..రూల్స్ పెట్టేది సామాన్యుల కోసం.. మా కోసం కాదు అన్నట్లుంది నగరంలో పోలీసుల తీరు. సామాన్యులకు ట్రాఫిక్ నియమనిబంధనల గురించి వివరించి.. వాటిని పాటించేలా చూడటమే కాక.. ఉల్లంఘిస్తే భారీ మొత్తం చలాన్లు విధించే పోలీసులు.. తమ విషయానికి వచ్చేసరికి ఈ రూల్స్ మాకు వర్తించవు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. వాహనాలకు సంబంధించి ఏ చిన్న డాక్యుమెంట్ లేకపోయినా, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినా భారీగా జరిమానా విధించే అధికారులు తాము మాత్రం వాటికి మినహాయింపు అంటున్నారు.హైదరాబాద్ పోలీసు వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు చూస్తే.. దిమ్మతిరిగి పోవాల్సిందే. వేల చలాన్లు పెండింగ్‌లో ఉండగా వీటి విలువ కోటీ రూపాయల పైమాటే అని తెలుస్తోంది. మరి వీటిని ఎవరూ చెల్లించాలి.. మాఫీ చేస్తారా అంటే..హైదరాబాద్ పోలీసు వాహనాలపై ఏకంగా 17, 391 చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక పెండింగ్ చలాన్ల మొత్తం అక్షరాల 69, 67, 885 రూపాయలు. ఇది ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు నమోదయిన చలాన్లు, జరిమానా వివరాలు. హైదరాబాద్ ట్రాఫిక్ మెన్‌గా గుర్తింపు పొందిన లోకేందర్ సింగ్.. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా.. ఈ అంశం వెలుగులోకి వచ్చింది. పైగా వీటిల్లో కొన్ని చలాన్లు 2017 నుంచి పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది.ఇక్కడ మరో ఆసక్తికర అంశం ఏంటంటే.. మోటార్ వాహనాల చట్టం , 2019లోని సెక్షన్ 210%దీ% ప్రకారం, నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులే.. వాటిని ఉల్లంఘిస్తే, వారికి రెండు రెట్లు జరిమానా విధించవచ్చని పేర్కొంది. ఈ ప్రకారం చూసుకుంటే పోలీసు శాఖకు రూ. 1.36 కోట్లు వరకు జరిమానా తప్పదని అర్థం అవుతోంది.ఈ ఉల్లంఘనలలో ఎక్కువ భాగం అతివేగం కారణంగా నమోదైనట్లు వెల్లడైంది.

# మెట్రో ప్రయాణికులకు కొత్త కష్టం..



హైదరాబాద్ : మెట్రో ఛార్జీల పెంపు ప్రయాణికులకు కొత్త సమస్యను తెచ్చి పెట్టింది. ఇటీవల ఛార్జీలను పెంచి 10 శాతం రాయితీ ఇవ్వటంతో ఛార్జీలు రూ.11, 17, 37, 56, 69కి సవరించబడ్డాయి. దీంతో నగదు చెల్లించే వారికి రూ.1, రూ.2 నాణేల కొరతతో చిల్లర సమస్య తీవ్రమైంది. కార్డు, ఆన్‌లైన్ చెల్లింపుల వారికి ఇబ్బంది లేకున్నా.. నగదు చెల్లించే వారు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఛార్జీలను రౌండ్ ఫిగర్‌లకు మార్చాలని ప్రయాణికులు సూచిస్తున్నారు.హైదరాబాద్ నగరంలోని ప్రధాన ప్రజారవాణా వ్యవస్థల్లో మెట్రో కీలకమైనది. ఆర్టీసీ తర్వాత ఎక్కువమంది ప్రయాణికులు మెట్రోల్లోనే ప్రయాణాలు సాగిస్తుంటారు. సరాసరిగా రోజుకు 5 లక్షల మంది మెట్రో ట్రైన్లలో ప్రయాణాలు చేస్తున్నారు. నగరంలో ఓ మూల నుంచి మరో మూలకు ఈజీగా, సౌకర్యవంతంగా చేరుకునేందుకు మెట్రోలను ఆశ్రయిస్తున్నారు. అయితే ఇటీవల మెట్రో సంస్థ ఛార్జీలను పెంచింది. 2017 నుంచి పాత మెట్రో ఛార్జీలు ఉండగా.. నిర్వహణ భారంతో మెట్రో సంస్థ ఛార్జీలను పెంచింది. ముందు 20 శాతానికి పైగా ఛార్జీలు పెంచి ఆ తర్వాత 10 శాతం రాయితీ ఇచ్చింది.ఛార్జీల పెంపుతో మెట్రో ప్రయాణికులకు కొత్త సమస్యలు మ్మొదలయ్యాయి. గతంలో టికెట్ ధరలు రూ.10, 15, 25, గరిష్ఠంగా రూ.60 వరకు ఛార్జీలు ఉండగా.. రూ.5 నాణేల లభ్యతతో చిల్లర సమస్య పెద్దగా ఉండేది కాదు. అయితే, ఇటీవల ఛార్జీలు పెంచి డిస్కౌంట్ ఇచ్చిన అనంతరం ధరలు రూ.11, 17, 37, 56, గరిష్ఠంగా రూ.69కి సవరించారు. ఈ తగ్గింపుతో ప్రయాణికులకు కొంత ఊరట లభించినప్పటికీ చిల్లర లేక ప్రయాణికులు, మెట్రో సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు.కార్డు లేదా ఆన్‌లైన్ చెల్లింపులు చేసే ప్రయాణికులకు ఎలాంటి సమస్య లేనప్పటికీ నగదు చెల్లించి టికెట్ కొనుగోలు చేసే వారికి మాత్రం చిల్లర సమస్యలు ఎదురవుతున్నాయి. మెట్రో స్టేషన్లలోని మరుగుదొడ్ల వద్ద కూడా ఇదే ఇబ్బంది తప్పడం లేదు. చిల్లర లేక నిర్దేశిత మొత్తం కంటే అధికంగా తీసుకుంటున్నారని వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. టెక్నికల్ సమస్యలు కూడా ప్రయాణికులను తీవ్రంగా వేధిస్తున్నాయి. టీ సవారీ యాప్, ఇతర ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకుని కార్డు రీఛార్జ్ చేసుకునే వారికి తరచుగా టెక్నికల్ సమస్యలు ఎదురవుతున్నాయి. టాపప్ చేసిన మొత్తం కార్డులో చూపించడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయి.ఈ పరిణామాలు మెట్రో ప్రయాణాన్ని మరింత అసౌకర్యంగా మారుస్తున్నాయి. మెట్రో అధికారులు ఈ చిల్లర, సాంకేతిక సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. మధ్యే మార్గం రూ.11 ఉన్న టికెట్ ధరలను రూ.10కి. రూ. 17 ఉన్న టికెట్ ధరలను రూ.15కు. రూ.69 ఉన్న ధరలను రూ.70కు ఇలా అడ్జెస్ట్ చేయాలని ప్రయాణికులు సూచిస్తున్నారు. తద్వార చిల్లర సమస్యలు తొలిగిపోవటంతో పాటు ప్రయాణికులపై భారం కాస్త అటు ఇటూ తగ్గటమో.. పెరగటమో.. జరుగుతుందని అంటున్నారు.

# రైతులకు తీపి కబురు.. మంత్రి తుమ్మల కీలక ప్రకటన, జులైలోగానే..



హైదరాబాద్: తెలంగాణలో ఎరువుల సరఫరాపై మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు జారీ చేశారు. సరఫరా చేయాల్సిన పెండింగ్ ఎరువులతో కలిపి జులైలోగా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వారికి శుభవార్త చెబుతూ.. ఎరువుల సరఫరాపై కీలక ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణలో రైతులకు తీపి కబురు. ఎరువుల సరఫరాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం రైతులు సాగుకు సిద్ధమైనా.. ఎరువులు సకాలంలో అందటం లేదు. ఈ నేపథ్యంలో ఎరువుల సరఫరాపై ఆదేశాలు జారీ చేశారు. జులైలోగా రైతులకు ఎరువులు అందాలని అన్నారు. బుధవారం సచివాలయంలో మార్క్‌ఫెడ్, వ్యవసాయశాఖ, ఎరువుల కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఎరువుల సరఫరాలో జాప్యంపై ఎరువుల కంపెనీల ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెలలో కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.22 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యాయని.. మే నెలలో కేటాయించిన 1.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 0.87 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కావడంతో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.జూన్ నెలకు కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నులతో పాటు, ఏప్రిల్, మే నెలల్లో తక్కువగా సరఫరా చేసిన 1.21 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కలిపి జూలై నెలలోగా తప్పనిసరిగా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. కేటాయించిన ఎరువులను సరఫరా చేయని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావారీగా కేటాయించిన ఎరువులను ఆయా జిల్లాలలోనే పంపిణీ చేసేలా కంపెనీలు జాగ్రత్త వహించాలని సూచించారు. అన్ని మండలాలలో రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువులు ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.ప్రతి జిల్లాలో ఈ నెలకు సరిపడా ఎరువులతో పాటు, వచ్చే నెలకు సరిపడా ఎరువులను కూడా ముందస్తుగానే జిల్లా కేంద్రంలో నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారీ కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలని, డీలర్లు ఈ-పాస్ ద్వారా అమ్మకాలు జరపకుంటే ఆయా మండలాల్లోని నిల్వలు తెలుసుకునే అవకాశం ఉండదని పేర్కొన్నారు. అలాంటి డీలర్లు, వారికి ఎరువులు సరఫరా చేసే కంపెనీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డైరెక్టర్‌ను ఆదేశించారు. తెలంగాణలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎరువుల కొరత లేకుండా చూడటం ప్రభుత్వ ప్రాధాన్యతగా మారింది.

# సింగరేణి సంస్థ కీలక నిర్ణయం.. కార్మికుల కోసం మరో పథకం

హైదరాబాద్: సింగరేణి కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.1.25 కోట్ల పరిహారం అందించేందుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటికే కోటి రూపాయల బీమా పథకం అమల్లో ఉండగా, ఇది అదనంగా అందుబాటులోకి రానుంది. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, అవుట్ సోర్సింగ్ కార్మికులకు రూ.40 లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని సింగరేణి సీఎండీ తెలిపారు.సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వారి కుటుంబాలకు నమ్మకం, భరోసా కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ తెలిపింది. ఇంతకు సంస్థ తీసుకున్న నిర్ణయం ఏంటంటే.. కార్మికుల కోసం ఆ సంస్థ మరో బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీని ప్రకారం ఇకపైన సింగరేణి కార్మికులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే.. వారి కుటుంబాలకు రూ.1.25 కోట్లు పరిహారం అందించనుంది. ఈమేరకు బుధవారం నాడు సింగరేణి సంస్థ.. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ.. ఇది అత్యద్భుత నిర్ణయమని ప్రశంసించారు. ప్రమాదవశాత్తు కార్మికులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ బీమా పథకాన్ని తీసుకువచ్చాం అని తెలిపారు. అయితే ఇప్పటికే సింగరేణి సంస్థ.. కార్మికుల కోసం కోటి రూపాయల బీమా పథకాన్ని అమలు చేస్తుంది. ఇప్పుడు తీసుకువచ్చిన రూ.1.25 కోటి బీమా పథకం.. దీనికి అదనం అని సీఎండి బలరామ్ వెల్లడించారు. అంతేకాక మిగిలిన బ్యాంకులతో పోలిస్తే.. పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రమాద బీమా మొత్తాన్ని రూ.1.25 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని తెలిపారు.ఇక సింగరేణి కార్మికులు ఎవరైనా మరణిస్తే వారిది సహజమరణమైతే ఆ కుటుంబానికి సంస్థ నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని సీఎండీ బలరామ్ తెలిపారు. అలానే అవుట్ సోర్సింగ్ కార్మికుల కోసం రూ.40 లక్షల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. సంస్థ తీసుకున్న నిర్ణయం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ అశోక్ చంద్ర మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తీసుకున్న నిర్ణయం.. ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అంతేకాక సంస్థతో తాము కుదుర్చుకున్న ఒప్పందం గురువారం నుంచి అమల్లోకి రానుందని తెలిపారు. బీమా మాత్రమే కాక సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్టులకు కూడా తమ పంజాబ్ నేషనల్ బ్యాంక్ పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.ఇక తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ఉద్యోగుల కోసం రూ.కోటి రూపాయలు ప్రమాద బీమా అందించేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు కోటి రూపాయల వరకు ప్రమాద బీమా చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈమేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియతో రేవంత్ సర్కార్ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే.

# ఏకంగా 12 గంటలు నాన్‌స్టాప్‌గా.. టీటీడీ సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది



తిరుపతి: దేవస్థానం ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిరంలో 12 గంటలపాటు ఉపనిషత్తులపై శ్రీ పొన్నా కృష్ణమూర్తి చేసిన వ్యాఖ్యానం ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. తైత్తిరీయ, మాండూక్య, ప్రశ్నోపనిషత్తులతో సహా పలు ఉపనిషత్తుల సందేశాలను ఆయన వివరించారు. మరోవైపు, తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం ముగింపు వేడుకలో శ్రీమలయప్పస్వామి బంగారు కవచంలో భక్తులకు దర్శనమిచ్చారు.తిరుపతి తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో సరికొత్త రికార్డును నమోదు చేశారు. ఈ మేరకు టీటీడీ ఒక ప్రకటన విడుదల చేసింది. 'జాతీయ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో జూన్ 11న తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 07 గంటల నుంచి రాత్రి 07.00 గం.ల వరకు నిర్విరామంగా ఉపనిషత్తుల సందేశంపై వ్యాఖ్యానం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌరాణిక శిరోమణి మరియు ధర్మప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ పొన్నా కృష్ణమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. 12 గం.ల పాటు నిర్విరామంగా వ్యాఖ్యాతగా వ్యవహరించినందుకు లండన్ కు చెందిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు అయింది' అని టీటీడీ తెలిపింది.'12 గం.ల పాటు తైత్తిరీయోపనిషత్, మాండూక్యోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, కేనోపనిషత్తు, ఐతరేయోపనిషత్తు, కఠోపనిషత్తు అంశాలపై వ్యాఖ్యానం చేశారు. తైత్తిరీయోపనిషత్ లో శిక్షావల్లి, బ్రహ్మవల్లి, భృగువల్లి అంశాలను, మాండూక్యోపనిషత్తులో లోకం, ప్రాణులు, భగవంతుడు ఒక్కటే అనే మహోన్నత సత్యం అనే అంశాన్ని, ప్రశ్నోపనిషత్తులో ప్రాణులు ఎక్కడ్నించి ఉద్భవించాయి, మనిషిలో ఏఏ శక్తులు ఉన్నాయి, ఏఏ శక్తులు పనిచేస్తాయి, ఓంకార ధ్యానం అంటే ఏమిటి, ఆత్మ ఎక్కడ ఉంది అనే అంశాలను, కేనోపనిషత్తులో శరీరం జీవించడం, మనస్సు పని చేయడం తదితర అంశాలను, ఐతరేయోపనిషత్తులో తల్లి నుంచి శరీరాన్ని తండ్రి నుండి ప్రాణాన్ని పొందే మనిషిలో భగవంతుడు ఆత్మగా ప్రవేశించడం, కఠోపనిషత్తులో విద్యార్థి యొక్క ఆత్మగౌరవం సర్వ శ్రేయోభిలాషత్వం, మనిషి చనిపోయిన తర్వాత ఏమవుతారు, మరణాన్ని జయించడం ఎలా అనే విషయాలపై నిర్విరామంగా 12 గంటల పాటు ఉపనిషత్తుల సందేశాన్ని వివరించారు' అని తెలిపారు.'ఈ కార్యక్రమానికి జాతీయ గీతా ప్రచార సమితి ప్రతినిధులుశ్రీ రాజబోయన వెంకటేశ్వర్లు, ఎస్వీ వేద విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుల్లపల్లి శ్రీ రామకృష్ణ మూర్తి, శ్రీ రామకృష్ణ మఠం నుండి పూజ్య శ్రీ శ్రీ శ్రీ స్వామి సుకృతానంద, శ్రీ లలిత పీఠం వ్యవస్థాపక పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానంద గిరి స్వామి వారు, తదితరులు పాల్గొన్నారు' అని టీటీడీ ప్రకటన విడుదల చేశారు.తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం బుధవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునర్ దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజ ల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

## కరోనాతో ముగ్గురు మృతి.. తెలుగు రాష్ట్రాల్లో యాక్టివ్ కేసులు ఎన్ని ఉన్నాయంటే..



అమరావతి : భారత్‌లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి.. పదులు, వందలుగా ఉన్న కేసులు.. ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం భయాందోళన కలిగిస్తోంది.. గురువారం కూడా కరోనా కేసుల సంఖ్య పెరిగింది. గత 24 గంటల్లో (గురువారం ఉదయం) దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7,154కి పెరిగిందని ఆరోగ్య %-% కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో 33 కేసులు నమోదయ్యాయి. 983 మంది కరోనా నుంచి కోలుకున్నారు. గురువారం కొత్తగా 3 కోవిడ్ సంబంధిత మరణాలు నమోదయ్యాయి.. మహారాష్ట్రలో రెండు, మధ్యప్రదేశ్‌లో ఒకరు మరణించారు. 2025 జనవరి నుంచి మొత్తం మరణాల సంఖ్య 77కి చేరుకుంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు 8,000 మందికి పైగా ఈ ఇన్ఫెక్షన్ నుంచి కోలుకున్నట్లు ప్రభుత్వం డేటాలో వెల్లడించింది.దాదాపు అన్ని రాష్ట్రాల్లో యాక్టివ్ కేసులలో స్వల్ప పెరుగుదల నమోదైనప్పటికీ.. కేరళలో అత్యధిక సంఖ్యలో కోవిడ్ -19 కేసులు నమోదవుతున్నాయి. గురువారం ఉదయం యాక్టివ్ కేసుల సంఖ్య 2165 గా ఉంది. ఇండియా కోవిడ్ -19 డాష్‌బోర్డ్ ప్రకారం.. గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు కూడా ఈ సంవత్సరం చాలా ఎక్కువ సంఖ్యలో యాక్టివ్ కేసులను నివేదించాయి. ఇదిలాఉంటే.. ఏపీలో 30 కేసులు పెరిగి.. యాక్టివ్ కేసుల సంఖ్య 103కి చేరుకుంది. తెలంగాణలో 1 కేసు నమోదు కాగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 12కి చేరింది.దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆసుపత్రుల సంసిద్ధతను అంచనా వేయడానికి దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్‌లను ప్రారంభించింది.. తగినంత ఆక్సిజన్ సరఫరా, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందులు ఉండేలా చూసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది. చాలా కేసులు తేలికపాటివని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఇంటి సంరక్షణలో ఉంటే సరిపోతుందని.. ఏమైనా జబ్బులు ఉంటే చికిత్స తీసుకోవాలని సూచించింది.

## ఘోర రోడ్డు ప్రమాదం..



నారాయణపేట : నారాయణపేట జిల్లా మక్తల్ స్ట్రింగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మక్తల్ మండలం బొందల్ కుంట గ్రామ స్టేజి వద్ద తెల్లవారు జామున గం.5.30లకు చీఎ - 167 జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో 18 మందికి తీవ్ర గాయాలైనాయి. క్షతగాత్రులను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బస్సు కర్ణాటక శివమొగ్గ నుంచి హైదరాబాద్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన సమయంలో బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ఉన్నారు.కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన దుర్గమ్మ ట్రావెల్స్ వోల్వో బస్సు ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయల్దేరింది. మక్తల్ మండలం నర్సిరెడ్డిపల్లికి చేరుకోగానే గురువారం (జూన్ 12) తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో జక్లేర్ గ్రామాల శివారులోని జాతీయ రహదారి 167 పై నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.నారాయణపేట జిల్లాలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో మితిమీరిన వేగంతో వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఒక్కసారిగా ఓ లారీని వెనుక నుంచి ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా 18 ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఎస్సై భాగ్యలక్ష్మీ రెడ్డి మీడియాకు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఏడు మందిని రాయచూర్, మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రులకు తరలించామని పేర్కొన్నారు.

## అవినీతికి ఆకలెక్కువ.. ఇప్పటివరకు బయటపడ్డ రూ.150 కోట్ల అక్రమాస్తులు

హైదరాబాద్: ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ అక్రమాస్తులపై విచారణ ముమ్మరం చేసిన ఏసీబీ%ొ% షాకింగ్ విషయాలు బయటపెడుతోంది. కరీంనగర్ జిల్లా చొప్పదండి డివిజన్ ఈఈగా పనిచేస్తున్న నూనె శ్రీధర్‌కు చెందిన ఇళ్లు, బంధువుల నివాసాలు తదితర 13 ప్రాంతాల్లో ఏసీబీ బుధవారం ఏకకాలంలో సోదాలు చేపట్టింది. శ్రీధర్ ఉద్యోగం మీద కంటే కమీషన్ల మీదే ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, కరీంనగర్‌లో విలువైన ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. తెల్లాపూర్‌లో ఖరీదైన విల్లా, అమీర్‌పేట్‌లో ఓ కమర్షియల్ కాంప్లెక్స్, హైదరాబాద్‌లో భారీ భవనం, వరంగల్‌లోనూ అపార్టుమెంట్లు, 16 ఎకరాల వ్యవసాయ భూములు, 19 ఇళ్ల స్థలాలు, రెండు కార్లు, బంగారు ఆభరణాలు కూడబెట్టినట్లు తేల్చారు. వీటి మొత్తం విలువ మార్కెట్‌లో 150 కోట్లు ఉంటుందన్నారు.ఇక మార్చి 2న ఓ ఫామ్ హౌస్‌లో శ్రీధర్ తన కుమారుడి హల్దీ, సంగీత్ ఫంక్షన్లను ఘనంగా నిర్వహించాడని తెలిపారు ఏసీబీ అధికారులు. అంతేకాకుండా మార్చి 6న థాయిలాండ్‌లో కొడుకు వివాహం జరిపించాడని%ొ%. అలాగే మార్చి 9న నాగోల్‌లోని ఓ కన్వెన్షన్ హాల్‌లో ఎంతో వైభవంగా రిసెప్షన్‌ను చేసినట్లు తెలిపారు. కొడుకు వివాహం కోసం పెద్ద మొత్తంలో కోట్ల రూపాయలు గుమ్మరించినట్లు ఏసీబీ గుర్తించింది. శ్రీధర్ ముందు పలు డాక్యుమెంట్లను పెట్టి మరీ విచారిస్తున్న ఏసీబీ అధికారులు%ొ% మరిన్ని అక్రమాస్తుల వివరాలు రాబట్టే పనిలో ఉన్నారు.

## ఎవ్వరు మేడం మీరు ఇంత ట్యాలెంటెడ్ ఉన్నారు.. ఈ బిల్డింగ్ చూసి ఆశ్చర్యపోయిన డిప్యూటీ స్పీకర్

అమరావతి : మనం చీమల పుట్టలు చూసినపుడు ఆశ్చర్యపోతాము. భూమి లోపల అంట చిన్న చిన్న జీవులు ఎలా మట్టిని పెకలించి వాటిని పుట్టగా మార్చుతాయో తెలుసుకుంటే అద్భుతమైన ఇంజినీరింగ్ ప్రతిభ కనిపిస్తుంది. పక్షులు సైతం చిన్న చిన్న గడ్డి పూచలను అల్లి అందమైన గూళ్ళు కట్టుకుంటాయి. చిన్నపాటి ప్రకృతి వైపరీత్యాలకు సైతం ఇవి తట్టుకుంటాయి. మరి వీటిని ఆదర్శంగా తీసుకుందో ఏమో ఒక మహిళ ఏకంగా 16 గజాల స్థలంలో 3 అంతస్తుల భవనం నిర్మించాడు. అతడి ప్రతిభకు మెచ్చుకోవలసిందే కానీ ఆ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు తీసుకోకపోవటంతో నేరుగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు దాన్ని కూల్చేయాలని ఆదేశించారు. తొలుత ఈ నిర్మాణాన్ని చూసి ఆశ్చర్యపోయిన ఆయన వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకువాలని ఆదేశాలు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే పదహారు గజాల స్థలంలో బిల్డింగ్ రెండు



అంతస్తులు, ఆపైన రేకులలో మరో ఫ్లోర్ ఏర్పాటు చేశారు. అంత చిన్న స్థలంలో ఆ ఇంటి నిర్మాణం చూసి విస్తుపోయారు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు. అనుమతులు లేకుండా నిర్మించారని తెలిసి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా పదహారు గజాల స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని కూల్చేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు. పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవా నికి విచ్చేసిన ఆయన పక్కనే నిర్మిస్తున్న భవనాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు. గ్రామకార్యదర్శి గోపి సమాధానమిస్తూ ఈ భవనానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అయినా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని తెలిపారు. అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మీరేం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. ఈ బిల్డింగును వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు.

## జగన్ కోసం జనం అంతలా ఎందుకు - ఢిల్లీ నేతలకు కీలక నివేదిక..!

అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంది. కూటమి లోని మూడు పార్టీలు తమ బలం పెంచుకునే ప్రయత్నాలు కొన సాగిస్తున్నాయి. టీడీపీ నేతలు వైసీపీ లక్ష్యంగా వ్యూహాలు అమలు చేస్తోంది. ఇదే సమయంలో జగన్ టీడీపీని టార్గెట్ చేస్తూ పోరుబాట మొదలు పెట్టారు. పరామర్శల పేరుతో జిల్లాలకు వెళ్తున్న సమయంలో భారీ జన స్పందన కనిపిస్తోంది. ఇదే ఇప్పుడ రాజకీయంగా చర్చకు కారణమైంది. ఇదే అంశం పైన ఢిల్లీ నేతలు సైతం ఆరా తీసినట్లు తెలుస్తోంది. కీలక అంశాలు ఈ సమయంలో రాజకీయంగా ఆసక్తిని పెంచుతున్నాయి.

మారుతున్న లెక్కలు : ఏపీలో కూటమి పాలన ఏడాది పూర్తవుతున్న వేళ.. 12 నెలల కాలంగా రాష్ట్రంలో పాలన.. రాజకీ య అంశాల పైన చర్చ జరుగుతోంది. కాగా.. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో తాము సాధించి న విజయాలను ప్రజల ముందుకు తీసుకొస్తోంది. ఇక.. 2024 ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం అయిన జగన్.. ఓటమి తరువాత తన పొరపాట్లను సరి దిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాను అధికారంలో ఉన్న సమయంలో కేడర్ ను నిర్లక్ష్యం చేసిన జగన్.. ఈ సారి ప్రాధాన్యత ఇస్తానని ప్రతీ సందర్భంలో చెబుతున్నారు. జిల్లాల వారీగా పర్యటనలు చేయాలని భావించినా.. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన తరువాత వెళ్లాలని నిర్ణయించారు. ఇక.. వైసీపీ కేసులు పలు ఆరోపణల్లో అరెస్ట్ అవుతున్నారు. ఈ అరెస్టు ల పైన ప్రభుత్వాన్ని జగన్ టార్గెట్ చేస్తున్నారు.

జన స్పందనతో : జగన్ ఎన్నికల్లో ఓటమి తరువాత వారంలో మూడు రోజులే తాడేపల్లిలో ఉంటున్నారు. మిగిలిన సమయం బెంగళూరులో ఉంటున్నారు. కాగా, జగన్ పరామర్శల కోసం జిల్లాలకు వెళ్లిన సమయం లో జనం నుంచి అనూహ్య స్పందన కనిపిస్తోంది. దీని పైనే ఢిల్లీ నేతలు ఆరా తీసినట్లు విశ్వసనీ య సమాచారం. సర్వే సంస్థలు.. బీజేపీ కోసం తెర వెనుక పని చేస్తున్న ముఖ్యుల నుంచి నివేదిక లు తీసుకున్నట్లు తెలుస్తోంది. జగన్ కు 2024 ఎన్నికల్లో 40 శాతం ఓటింగ్ వచ్చింది. ఏడాది కాలంలో జగన్ కు వచ్చిన ఓటింగ్ లో మార్పు రాలేదని నివేదకలో పేర్కొనన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో కూటమి ప్రభుత్వం పథకాల అమలు విషయంలో తాత్సారం



చేయటంతో జగన్ పాలనలో పథకాలు తీసుకున్న వారంతా ఇప్పుడు అసంతృప్తితో ఉన్నట్లు గుర్తించారు. కొన్ని జిల్లా ల్లో కూటమి ఎమ్మెల్యేల వ్యవహార శైలి ప్రజల్లో ఆగ్రహానికి కారణంగా చెబుతున్నారు.

తగ్గని ఆదరణ : కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ అమలు చేసినా.. జగన్ కు తొలి నుంచి మద్దతుగా నిలిచిన ఓట్ బ్యాంక్ తమ వైపు తిప్పుకోవటం సాధ్యం కాదని టీడీపీ నేతలు సైతం అంగీకరిస్తు న్నారు. కూటమిలో మూడు పార్టీల మధ్య క్షేత్ర స్థాయిలో సమన్వయం కొరవడిందని ఆ నివేదిక లో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అదే విధంగా వరుస కేసులు.. అరెస్ట్ లు కూడా వైసీపీ పైన కొన్ని వర్గాల ప్రజల్లో సానుభూతి పెరుగుతున్నట్లు గుర్తించిన అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. కూటమిలోని మూడు పార్టీల కేడర్ లోనూ సంతృప్తి కనిపించటం లేదనే వాదన ప్రస్తావించనట్లు తెలుస్తోంది. జగన్ - టీడీపీ ఓట్ బ్యాంక్ దాదాపు సమానంగా ఉంది. కూటమితో కలవటంతో భారీ మెజార్టీ దక్కింది. తొలి నుంచి జగన్ కు మాస్ ఫాలోయింగ్ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. దీంతో, ఇప్పుడు కూటమి నేతలు జగన్ లక్ష్యంగా ఎలాంటి కొత్త వ్యూహాలు అమలు చేస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## బుద్ధొచ్చింది- నా కష్టం ఏ పగోడికి కూడా రాకూడదు: ఒక వాతకు 10 వాతలు తప్పవ్

అమరావతి : వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పేర్ని నాని.. పార్టీ నాయకులు, అనుచరులతో సమావేశం అయ్యారు. మచిలీపట్నంలో ఈ భేటీ ఏర్పాటైంది. ఇందులో కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రస్తావించారు.కాకినాడ పోర్ట్ లో దొరికిన రేషన్ బియ్యం ఏమైందని ప్రశ్నించారు పేర్ని నాని. సీజ్ చేసిన షిప్ నుంచి అన్ లోడ్ చేసిన 22 లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం ఎక్కడుందని నిలదీశారు. షిప్ లోకి లోడ్ చేసిన బియ్యం అంత కూడా 120 రైస్ మిల్లర్ల నుంచి వచ్చినట్టుగా దర్యాప్తులో తేలిందని, అదంతా ప్రభుత్వ రికార్డుల్లోనే ఉందని పేర్కొన్నారు.సీజ్ ద గోడౌన్, సీజ్ ద షిప్ వ్యవహారంలో రాష్ట్రం మొత్తం మీద తన ఒక్కడి మీదే కేసు నమోదైందని పేర్ని నాని చెప్పారు. పౌర సరఫరాల శాఖ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎప్పుడు కూడా క్రిమినల్ కేసులు నమోదు కాలేదని, తనపై మాత్రం ఈ కేసు ఉందని చెప్పారు. తనకు ముందు గానీ, తన తరువాతీ గానీ మరెవరి మీద కూడా ఒక్క కేసును కూడా ఈ ప్రభుత్వం పెట్టలేకపోయిందని అన్నారు. దీన్ని బట్టి చూస్తే ఈ కేసు ఉద్దేశం ఏమిటో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కేసు విషయంలో తన భార్య కోసం విపరీతంగా ప్రయత్నించారని విమర్శించారు పేర్ని నాని. భార్యను తీసుకుని రోజుకో చోట దాక్కుంటూ 15 రోజుల పాటు తిరిగారనని పేర్నినాని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలోనే తాను రాజకీయంగా చచ్చిపోవాలి.. రాజకీయాలను మానేయ్యాలి. ఎవరికీ రాకూడని దుస్థితి అది.. అని పేర్కొన్నారు.తాను పడ్డ కష్టాలు ఏ పగోడికి



కూడా రాకూడదని పేర్ని నాని. అదృష్టవశావత్తూ ముందస్తు బెయిల్ లభించిందని చెప్పారు. బెయిల్ వచ్చాక కూడా వదల్లేదని, జనవరి 1వ తేదీన తన భార్యను పోలీస్ స్టేషన్ కు పిలిపించి సీఐ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని వాపోయారు. రోజులు వాళ్లవి. ఒక వాతకు 10 వాతలు పెట్టే రోజు ఖచ్చితంగా వస్తుంది.. అని పేర్ని నాని ధీమా వ్యక్తం చూశారు.కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని, భార్యకు బెయిల్ వచ్చేంత వరకు మాట్లాడొద్దని సన్నిహితులు చెప్పిన సలహాల ఆధారంగా తాను కొద్దిరోజుల పాటు సైలెంట్ అయ్యానని పేర్ని నాని అన్నారు. తన మౌనాన్ని టీడీపీ వాళ్లు దుష్ప్రచారం చేశారని విమర్శించారు. గోడౌన్ భార్య పేరు ఉందని, తనపై కేసుల వ్యవహారంలో ఇంట్లో ఆడవాళ్లను కూడా ఇరికించడం వల్ల ఏమీ మాట్లాడలేకపోయానని చెప్పారు.రాయకీయాల్లో ఉన్నప్పుడు భార్య గానీ, ఇంట్లో ఆడవాళ్ల మీద గానీ ఎటువంటి ఆస్తులు పెట్టకూడదని తనకు బుద్ధొచ్చిందని పేర్ని నాని వ్యాఖ్యానించారు. పుట్టినప్పటి నుంచి ఈ రోజు వరకు కూడా ఒక్క రూపాయి కూడా పాపపు సొమ్మును తీసుకోలేదని తేల్చి చెప్పారు. స్వార్థం కోసం అధికారాన్ని ఉపయోగించి ఏ పనీ చేయించుకోలేదని అన్నారు.ఇప్పుడు ఇళ్ల పట్టాల విషయంలో అవినీతి జరిగిందంటూ తనను ఇరికించడానికి మంత్రి కొల్లు రవీంద్ర ప్రయత్నిస్తోన్నాడని, ఇంటి మీద టీడీపీ జెండా ఎగురుతున్న వాళ్లను అడిగినా కూడా ఇళ్ల పట్టా కోసం ఎవరికైనా లంచం ఇచ్చావా అంటే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదనే అంటాడని అన్నారు. 25 వేలకు పైగా ఇళ్ల పట్టాల కోసం భూములు ప్రతి రైతుకు, ప్రతి పైసాకు చెక్కులు ఇచ్చామని చెప్పారు.రేషన్ బియ్యం, ఇళ్ల పట్టాలు కొన్న భూముల్లో తనను జైలులో వేయిస్తానంటూ కొల్లు రవీంద్ర ప్రకటించి ఏడాది దాటిందని, ఇప్పటికీ ఎందుకు అరెస్ట్ చేయించలేకపోయాడని ప్రశ్నించారు పేర్నినాని. నిఖార్సుగా బతుకుతున్నాం కాబట్టే తప్పుడు కేసులు పెట్టలేకపోయాడని అన్నారు.ఎటువంటి కేసులకైనా ఇప్పుడు భయపడే ప్రసక్తే లేదని పేర్ని నాని స్పష్టం చేశారు. భార్య జైలుకు పోకూడదనే ఒక్క కారణంతోనే గతంలో ఆమెను తీసుకుని ఊరు దాటాల్చిందని, ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. పేర్ని నాని గానీ, పేర్ని కిట్టు గానీ కేసులకు భయపడబోరని చెప్పారు.

# Film Festivals and the 3C Mantra: Creativity, Culture, Commerce

In an era marked by technological acceleration and cultural fluidity, film festivals serve as vital spaces of connection and creation. They are where artistic vision finds commercial grounding and where the business of cinema becomes inseparable from the soul of storytelling.The 3C's mantra that defines the film festival ecosystem — Creativity, Culture, and Commerce — has become the cornerstone of a global cinematic renaissance. Today, film festivals are not just glamorous red-carpet affairs or celebrity-driven events; they are transformative platforms unlocking new opportunities for content creation, cross-cultural collaboration, global networking, strategic partnerships, and narrative innovation. In short, they are the modern-day crucibles where storytelling meets strategy.From Cannes to Berlin, Venice to IFFI, Locarno to Sundance, film festivals have evolved into sophisticated arenas that redefine cinematic expression.They are reshaping the celluloid experience through experiential storytelling, sustainable creative roadmaps, and tech-enabled narratives that resonate across boundaries. Their evolution reflects a collective aspiration to reimagine the medium, not just in how films are made, but in how they are shared, discussed, and remembered.The world's most celebrated film festivals have retained their traditional flavour while courageously stepping into new territory.The Cannes Film Festival, for instance, remains a symbol of glamour, yet now actively promotes ecological awareness and inclusivity through programs like the "Cinema for the Climate" section. Similarly, the Venice Biennale embraces innovation through its Virtual Reality section, while TIFF (Toronto International Film Festival) has become known for elevating social-issue films into the awards circuit. These examples highlight how the 3C's are no longer abstract ideals; they are tangible, operational principles shaping programming and policy.The unified objective is clear: visualise the future of cinema through the lens of commercial viability, cutting-edge technology, and artistic innovation. And festivals, in balancing these objectives, are becoming incubators of excellence, where ideas are born, refined, and launched into the world.Film markets are an integral part of this new cinematic landscape. Events such as Marché du Film at Cannes and Film Bazaar at IFFI serve as value-creation platforms where creativity meets investment. These markets offer a single — window ecosystem for distributors, producers, and emerging talent to forge deals, secure financing, and explore global collaborations.You could feel this unfolding in real-time at Cannes 2025. The atmosphere wasn't just about premieres; it was about presence, about ideas landing with impact.Mission Impossible: The Final Reckoning opened to packed houses, but it wasn't just a franchise flex anymore. There was something more grounded beneath the action, a sense of purpose, and the co-production buzz around it was loud, American spectacle meeting European strategy. And then there was Homebound, that small, aching film about displacement and the idea of home, which left people silent after the credits. It was the kind of film that didn't shout but stayed.Meanwhile, the Marché du Film pulsed like its own beating heart. Pavilions were fuller; deals more layered. Conversations spanned multilingual co-productions, AI-led storyboarding, and even climate-conscious filmmaking.It wasn't transactional; it was transformative. Countries like India, South Korea, and Nigeria didn't just showcase films; they showed up with vision, and with intent. Cannes 2025 made one thing abundantly clear: creativity doesn't get diluted by commerce, it grows because of it. And culture? Culture was the thread running through it all, holding it together, making it matter.Today's commercial landscape at festivals is populated by accredited agents, pavilions, exhibitors, and stakeholders who are not just selling films; they're shaping the business of storytelling. Co-production deals, project financing, distribution arrangements, and IP partnerships are negotiated in these spaces, affirming the financial architecture of the festival ecosystem.Notably, the commercial value of festivals is no longer transactional but transformational. They're redefining how cinema is monetised and how stories are positioned globally. In the age of OTT, film festivals have also become spaces for digital content negotiations, IP marketing, and branded storytelling ventures. Each global festival has carved a distinct identity. While Cannes stands for glamour and auteur prestige, Berlinale champions political cinema, and Locarno thrives on experimentation. These brands have emerged from consistent visual language, storytelling themes, fashion statements, and strategic stakeholder engagement.In this ecosystem, branding is not just about logos or campaigns; it's about shaping a cinematic culture. It's the deliberate interplay of Creativity, Culture, Content, and Consistency, the 4Cs of festival branding. The buzz, the arc lights, the curated installations, and even the architectural design of venues contribute to the festival's emotional and cultural memory.India's growing role in the global cinematic discourse is exemplified by the Bharat Pavilion at Cannes, designed by the National Institute of Design, Ahmedabad.Titled The Sutradhara, or storyteller, it reflects India's fusion of tradition and innovation. With its 2024 theme, Create in India, the Pavilion spotlighted India's vibrant cinematic heritage, technological readiness, and openness to global partnerships. More than just a national representation, the Bharat Pavilion has become a diplomatic and cultural bridge; connecting India's storytellers with producers, buyers, critics, and policymakers from across the world. It's a space where artistry meets policy, and where culture is leveraged for creative diplomacy.The Bharat Parv, an integral part of the Pavilion experience, adds a further dimension to celebrating Indian cuisine, music, craftsmanship, and diversity. This new format of global storytelling mirrors the idea of Vasudhaiva Kutumbakam: the world as one family. And importantly, it sends a clear message: India is not just a content provider, it's a creative force and co-production hub.Film festivals today function as living ecosystems, nurturing voices, encouraging risk-taking, and building transnational communities. Their role in shaping public perception, fostering policy discourse, and enabling commercial success is more relevant than ever.Whether it was Cannes' "Cinema for the Climate," Venice's

# Highways to prosperity and growth

With game-changing projects like Greenfield expressways, aerial buses, and the Gati Shakti platform, the Modi Government is rewriting the narrative of development — one road at a time When Narendra Modi took oath as India's Prime Minister in 2014, the BJP-led Central Government prioritised infrastructure development above all else from that very moment. In this direction, the Ministry of Road Transport and Highways became the focal point of infrastructure growth.Under Modi's leadership, this Ministry has not only accelerated the country's economic development but has also given it a new dimension over the 11 years since 2014. The construction of highways — both completed and upcoming — has played a significant role in changing the trajectory of the country's growth.Efficient highways, waterways, and railways can reduce logistics costs and boost the economy. Prime Minister Narendra Modi dreams of making India a 'Vishwaguru' (World Leader). India has emerged as the world's third-largest economy and a $5 trillion economy.To fulfil this dream, we need to increase exports, which will, in turn, boost growth in agriculture, services, and industrial sectors. In the past 11 years, the roads built have already reduced our logistics costs from 16 per cent to 10 per cent, and next year, we aim to bring it down further to 9 per cent. This will enhance our exports, make us more competitive, and help India advance more powerfully toward becoming a 'Vishwaguru'.The Ministry of Road Transport and Highways is building 25 new Greenfield Express Highways across the country. Over 3,000 km of highways are also being built to connect ports and promote religious tourism. The Government's efforts to boost religious tourism are also taking shape. The Buddhist Circuit project, completed at a cost of Rs 22,000 crore, has significantly increased the number of tourists visiting the birthplace of Lord Buddha from South Asia, Indonesia, Malaysia, China, Singapore, and Japan. Simultaneously, the number of pilgrims visiting the Char Dham sites — Badrinath, Kedarnath, Gangotri, and Yamunotri — has tripled. A ropeway worth Rs 12,000 crore is being constructed to connect Kedarnath. About 90 per cent of the work on the road linking Kailash Mansarovar in Uttarakhand to Pithoragarh has been completed. In India, particularly in the national capital, the dream of 'flying buses' is on the verge of becoming a reality.his includes aerial buses, flash-charging electric buses, and double-decker flying buses for hilly regions. The aerial bus service from Dhaula Kuan in Delhi to Manesar, based on a skyway system, is almost in its final stages. I am confident that this experiment will be crucial in resolving the persistent traffic congestion on this special route. Nagpur will soon see the launch of the first flash-charging electric bus. It will have 135 seats, executive class, front TV screens, and bus hostesses like air hostesses. This bus will have a maximum speed of 120 km/h and will stop every 40 km for just 30 seconds to fully charge before resuming its journey.Such work cannot be achieved by merely sitting in an office preparing DPRs — it requires wholehearted effort! A recent study by IIM-Bangalore on road construction revealed that every Rs 1 spent on National Highway (NH) construction has led to a Rs 3.21 increase in India's GDP, a multiplier effect of 3.2 times. Consequently, domestic production has grown by 9 per cent and car sales by 10.4 per cent. The work done by the Ministry of Road Transport and Highways has not only boosted economic activity but also created numerous job opportunities. Here are some figures worth noting: In 2014, India had only 91,000 km of national highways. By 2024, this network has expanded by nearly 60 per cent to 1.46 lakh km.The daily pace of road construction has increased from 12 km/day to 28–30 km/day. Under the ambitious Rs 5.35 lakh crore Bharatmala project, the target is to build 65,000 km of roads, including economic corridors, international border roads, and border area connectivity.This plan is a decisive step toward reducing India's logistics costs further. The 'Gati Shakti' and multimodal connectivity initiative integrates roads, railways, air, waterways, and ports into a single digital platform, which has helped ensure timely project completion.Our ministry has also started implementing road development projects through public-private partnership (PPP) models, which has attracted significant private investment. Under this model, road projects worth over



Rs 12 lakh crore have been undertaken. This journey, which began in 2014, is not just about roads; in a way, it has become the lifeline of India's progress.The expansion of the highway network has not only made travel easier but also boosted domestic trade, industry, tourism, and safety. From day one, our Government has been working tirelessly to ensure inclusive development reaches every person in the last row of society. We are committed to accelerating this work even faster in the coming years to achieve this goal as soon as possible. We now have a clear vision of building world-class infrastructure and making our national highways network superior to even that of the United States by 2047, so that India becomes an economic superpower. "America does not have good roads because it is rich; America is rich because it has good roads." This quote by former US President John F Kennedy, displayed in my office at the Transport Bhavan in Delhi and earlier in Maharashtra when I was a minister, is not there by chance.This has been our guiding mantra for the past 11 years under the leadership of Modi ji. We are determined to carry this work forward even faster in the future. In the coming years, India's road infrastructure will be better than that of the United States — this is not a dream, but a reality taking shape. By maintaining a balance of quality, speed, transparency, and environmentally-friendly policies, India's national highway network will be recognised at the global level.

# Pawan Kalyan must face YCP attack?



It is an established fact that the YSR Congress party has one of the strongest social media mechanisms for South Indian political party. Incidentally, they had turned down a few films against their interest in recent times.It could perhaps be noted that Andhra Pradesh Deputy chief minister Kalyan might also have to be bracing himself for something like this soon. This could very well be the case with his upcoming film Hari Hara Veera Mallu.The film is likely release this June or early in July. This would also warrant is a social media attack from YSR Congress ecosystem. They will be doing everything in their power to defame this film and hit the revenue of Kalyan.This has been the case with several films in recent times, as they could not face the attack of YCP troops on social media and had to bow to the same. We could be witnessing something like this again in the case of HHVM henceforth.No matter when this film releases, there will obviously be a wave or attack from YCP troopers and there will be several troll posts against the same. This is something that the makers of this film preparing for already.This is simply a non negotiable situation and it has to be seen how the concerned parties would come out of the same. It surely is going to be a challenge and half for everyone involved.

# Indian runs away at airport while getting deported




The fear of getting deported is very much real in the Indian community that has been staying in the United States and this fear is slowly passing on other countries as well. The same is under look viral video where an Indian man is seen running away at the airport while the United Kingdom authorities are deporting him.Incidentally, a man who was due to be deported to India caused quite a scene at London's Heathrow Airport on Tuesday, June 10, 2025. As officials prepared to move him onto a plane, he dashed onto the runway. He ran for a few minutes before airport workers in bright safety vests caught up with him and restrained him.Eventually, several workers managed to hold him down and escort him back from the runway. Airport operations were briefly slowed, but flights were not seriously affected. After being caught, the man was secured and returned to immigration officers.UK officials have not released details about why he was being deported or how he managed to run onto the runway. He is now back in official custody and facing the consequences of his actions at the airport.Deportation has become a real problem for the Indian community that has been staying in other countries and the situation is not looking very promising for the time being. It is advised for the general folk to be more watchful of their surroundings and follow proper visa procedures.

# Heartbreaking Picture of Indian Deportee: What India Said?



It is already known that the United States authorities have largely amplified the deportation drive in the country and they are not thinking twice when it comes to departing the illegal population.Incidentally, an Indian man was recently detained at Newark Airport in the United States after authorities found that he had entered the country illegally. According to sources from the Ministry of External Affairs (MEA), U.S. officials stated that his behavior was "not conducive for travel." As a result, he was restrained, taken for a medical evaluation, and then placed in detention.The MEA has confirmed that the man's entry into the U.S. was unauthorized. He reportedly did not have valid documents and was trying to stay in the country illegally. This has raised serious concerns about illegal immigration and the increasing number of such cases involving Indian nationals.The Indian Consulate in New York is currently in touch with U.S. authorities regarding this case. They are monitoring the situation and ensuring that the man's rights are not violated while he remains in custody. The MEA also stated that it is working to gather all facts before taking any further steps.This case has gained attention due to growing incidents of Indians attempting to enter the U.S. without proper documentation, sometimes through dangerous and illegal means. Indian authorities are urging citizens to avoid such risks and follow legal immigration procedures for travel and settlement abroad.

# AP Govt To Start Thalliki Vandanam



It has been exactly a year since the formation of the NDA government in Andhra Pradesh and this is being marked with a significant government program in the form of Thalliki Vandanam.It has been officially communicated by the government of Andhra Pradesh that this hallmark program is going to come to implementation very soon and Chief Minister Chandrababu announced the same.On the occasion of the coalition government completing one year, Chief Minister Chandrababu Naidu has given approval for the launch of the "Talli Ki Vandanam" scheme. This scheme is a part of the government's "Super Six" promises made during the elections. It will be officially launched tomorrow.Under this scheme, financial support will be given to mothers of school-going children. Around 67 lakh mothers will benefit from this, and the amount will be directly credited into their bank accounts. A total of ?8,745 crore will be released under this scheme.The scheme will cover 67,27,164 students, including those newly admitted into Class 1 and Intermediate First Year. Once the admission process is completed and student details are collected, the funds will be sent to the respective mothers.The government has also issued a G.O. today with detailed guidelines for the implementation of the scheme. So far, the government has already fulfilled several promises including the pension hike, Anna Canteens, Mega DSC, and Deepam-2. With Talli Ki Vandanam, another promise becomes a reality, showing the government's strong commitment to welfare and education.

# Major Mass Shooting Averted In USA



It is known that the United States is in famous for the mass shooting incident that happened in the country very often. But this alarming trend has thankfully slowed down after the onset of the Donald Trump administration in the United States of America.Now the FBI director Kash Patel has revealed that the U.S. Security authorities have successfully detained a member who planned a a mass shooting in the New York City of U.S.Major news… earlier this afternoon, Muhammad Shahzeb Khan, a Pakistani citizen residing in Canada, was extradited to the United States on charges of attempting to provide material support to ISIS and attempting to commit acts of terrorism, Patel stated.In the fall of last year, Khan allegedly planned to travel from Canada to New York and carry out a mass shooting in support of ISIS at a Jewish Center in Brooklyn. Khan allegedly planned his attack to occur on October 7, 2024 — the one year anniversary of the Hamas terrorist attack in Israel.Thankfully, the great work of FBI teams and our partners exposed those plans and shut them down — and Khan was arrested by Canadian authorities on September 4, 2024.He has now arrived in the U.S. and will face American justice. This case is a reminder of the constant threat of terrorism facing every corner of the world — as well as the disturbing rise in threats against our Jewish communities. Your FBI will continue to be on guard and work around the clock to counter them, the statement further added.










## బీసీసీఐ తప్పు చేసింది.. నేనైతే కోహ్లీని కెప్టెన్ చేసేవాడిని: రవి శాస్త్రి



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తీరు తనను బాధించిందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో ఎన్నో అద్భుత విజయాలు అందించడంతో పాటు మరెన్నో మైలు రాళ్లు అందుకున్న విరాట్ కోహ్లీకి ఘనమైన వీడ్కోలు దక్కాల్సిందని అభిప్రాయపడ్డాడు. విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ విషయంలో బీసీసీఐ తప్పు చేసిందని పరోక్షంగా వెల్లడించాడు. బీసీసీఐ, ఆటగాళ్ల మధ్య మరింత సమన్వయం అవసరమని సూచించాడు. 36 ఏళ్ల విరాట్ కోహ్లీ ఆకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అత్యంత ఫిట్టెస్ట్ క్రికెటర్ అయిన విరాట్ కోహ్లీ.. వైట్ బాల్ క్రికెట్ నుంచి తప్పుకున్నా.. టెస్ట్ క్రికెట్‌లో మరో 2-3 ఏళ్లు ఆడుతాడని అంతా భావించారు. కానీ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన వారం వ్యవధిలోనే కోహ్లీ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేసిన విరాట్ కోహ్లీ.. వీడ్కోలు మ్యాచ్ లేకుండానే రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా కోహ్లీ రిటైర్మెంట్‌పై స్పందించిన రవి శాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తానే బీసీసీఐ స్థానంలో ఉండి ఉంటే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముగిసిన వెంటనే విరాట్ కోహ్లీని కెప్టెన్ చేసేవాడినని తెలిపాడు. 'ఏ ఆటగాడైనా రిటైర్మెంట్ ప్రకటించినప్పుడే అతను ఎంత విలువైన ఆటగాడో తెలిసొస్తుంది. విరాట్ కోహ్లీ ఇలా రిటైర్ అవ్వడం చూసి బాధపడ్డాను. అతనికి గౌరవమైన వీడ్కోలు దక్కాల్సింది. ఆటగాళ్లు, బోర్డుకు మధ్య మరింత సమన్వయం ఉండాలి. ఈ విషయంలో నేను ఏదైనా చేయగలిగే స్థాయిలో ఉంటే మాత్రం ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముగిసిన వెంటనే విరాట్ కోహ్లీని టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా ప్రకటించేవాడిని.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన విరాట్ కోహ్లీ 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. కనీసం 10వేల పరుగులు చేసే వరకైనా కోహ్లీ ఆటలో కొనసాగాల్సిందనేది చాలా మంది అభిమానులు అభిప్రాయం. మానసికంగా ఒత్తిడికి గురవ్వడంతోనే విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడని గతంలో ఓ ఇంటర్వ్యూలో రవిశాస్త్రి తెలిపాడు. శారీరకంగా ఫిట్‌గా ఉన్నా.. మానసికంగా కోహ్లీ అలసిపోయాడని చెప్పాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు దక్కాయి. అతని సారథ్యంలోనే భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు తెరలేవనుంది.

## నేను పిచ్చోడిని కాదు.. నాకు ఆర్సీబీ ఎందుకు?: కర్ణాటక డిప్యూటీ సీఎం

ఐపీఎల్‌లో 17 ఏళ్ల నిరీక్షణను ముగిస్తూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) టైటిల్‌ను కైవసం చేసుకుంది. అయితే ఛాంపియన్‌గా మారిన మరుసటి రోజే జట్టు సంబరాలు విషాదంగా మారాయి. చిన్నస్వామి స్టేడియంలో జట్టు విజయోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన అభిమానుల మధ్య తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 33 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీని ప్రభావం ఆర్సీబీ జట్టుతో పాటు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్‌పై పడింది. ఈ కేసులో ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్‌తో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ వివాదం తర్వాత ఆర్సీబీ బ్రాండ్ విలువపై కూడా గణనీయమైన ప్రభావం పడింది. ఆర్సీబీ జట్టును విక్రయించే ఆలోచనలో ఉన్నారని కూడా పుకార్లు ప్రచారంలో ఉన్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును కొనుగోలు చేయడానికి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఆసక్తితో ఉన్నారని కూడా కొన్ని వార్తలు వచ్చాయి. అయితే తాజా ప్రకటనలో డీకే శివకుమార్ ఈ పుకార్లను పూర్తిగా ఖండించారు. ఆర్సీబీని కొనుగోలు చేస్తున్నారనే వార్తలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పూర్తిగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ.. "నేను పిచ్చోడిని కాదు. నేను చాలా కాలంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్‌తో మాత్రమే అనుబంధం కలిగి ఉన్నాను. అంతే, అంతకు మించి ఏమీ లేదు. నాకు సమయం లేదు. అయితే మేనేజ్మెంట్‌లో భాగం కావాలని నాకు ఆఫర్ వచ్చింది. నాకు ఆర్సీబీతో ఏం పని? నేను కనీసం 'రాయల్ ఛాలెంజ్' కూడా తాగను" అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఆర్సీబీని విక్రయిస్తున్నారనే పుకార్లను జట్టు యజమానులు కూడా పూర్తిగా ఖండించారు. అయితే ఈ వార్తలను ఆర్సీబీ యాజమాన్యం అయినటువంటి డియాజియా కంపెనీ ఖండించింది. ఆర్సీబీ ఫ్రాంచైజీని విక్రయిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేసింది. ఆ వార్తలన్నీ ఊహాజనితాలేనని వెల్లడించింది. ఆర్సీబీ అమ్మకానికి చర్చలు కూడా జరగలేదని పేర్కొంది. ఇండియాలో ఆల్కహాల్, పొగాకు బ్రాండ్ల ప్రమోషన్‌పై నిషేధం ఉన్నా మా ఉత్పత్తులను ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేసుకుంటామని.. దానికి, ఆర్సీబీ అమ్మకానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఈ మేరకు కంపెనీ అధికారికంగా ప్రకటనను విడుదల చేసింది. ఇలా ప్రస్తుతం జరుగుతున్న ప్రచారానికి తెరదించింది. వారు బీఎస్ఈ పర్యవేక్షణ విభాగానికి రాసిన లేఖలో ఈ వార్తలన్నీ కేవలం పుకార్లేనని స్పష్టం చేశారుచిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 33 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హైకోర్టు కూడా ఈ విషయంలో కఠిన వైఖరిని అవలంభించింది. కోర్టు ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలే దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కూడా కొట్టివేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది.

# ఈ ఏడాదితో పూజ ఫ్యూచర్ తేలిపోనుందా?



టాలీవుడ్ టాప్ స్టార్ హీరోల్లో దాదాపు అందరితోనూ హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగు సినిమాల్లో పెద్దగా కనిపించడం లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈమె జోరు కొన్నాళ్లకే మసకబారింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు.. ఐదు సినిమాలు ఉన్నాయి. అన్నీ కూడా హిందీ, తమిళ్ సినిమాలు కావడం విశేషం. తెలుగులో ఈ అమ్మడు మళ్లీ నటిస్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తెలుగులో ఒకప్పుడు మోస్ట్ బిజీ హీరోయిన్‌గా ఉన్న ఈ అమ్మడు ఇప్పుడు ఒక్క తెలుగు సినిమా ఆఫర్ చేతిలో లేకపోవడంతో ఫ్యాన్స్ తెగ ఫీల్ అవుతున్నారని తెలుస్తోంది. ముందు ముందు అయినా ఈమె టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇచ్చేనా అనేది అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఈమె చేస్తున్న సినిమాలు వరుసగా బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకోవడంతో పాటు, ఇండస్ట్రీ హిట్‌గా నిలిస్తే తప్పకుండా తెలుగు ఫిల్మ్ మేకర్స్ మరోసారి ఈమె వైపు తిరిగి చూసే అవకాశాలు ఉన్నాయి. ఇండస్ట్రీలో సక్సెస్‌లు ఉన్న వారికే ఆఫర్లు వస్తాయి. అదే ఫార్ములా ఖచ్చితంగా పూజా హెగ్డేకు వర్కౌట్ అవుతుంది. రాబోయే ఏడాది కాలంలో పూజా హెగ్డే నుంచి కూలీ, హై జవానీ తో ఇష్క్ హోనా హై, జన నాయగన్, కాంచన 4 సినిమాలు రానున్నాయి. ఈ నాలుగు సినిమాలు సూపర్ హిట్ కావడంతో పాటు, ఆ సినిమాల్లో ఈమె పాత్రకు మంచి గుర్తింపు దక్కడంతో పాటు, ఆమె నటన గురించి మాట్లాడుకుంటే అప్పుడు కోలీవుడ్‌లో ఛాన్స్ దక్కవచ్చు. టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్, బాలీవుడ్‌లో ఈ అమ్మడు కంటిన్యూ కావాలన్నా కూడా ఆ సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడి కెరీర్ ఊగిసలాటలో ఉంది. ఆ సినిమాల ఫలితాలపైనే ఈమె యొక్క సినిమా కెరీర్ ఆధారపడి ఉంటుంది అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమె షేర్ చేస్తున్న అందమైన ఫోటోలను అభిమానులు తెగ ఇష్టపడుతున్నారు. కానీ సినిమాల్లో ఈమె పాత్రలను సైతం ఇష్టపడితేనే కెరీర్‌లో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. రాబోయే ఏడాది కాలం పాటు ఈమెకు గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈమె చేసిన డీజే, అరవింద సమేత, అల వైకుంఠపురంలో, రాధేశ్యామ్ సినిమాలతో మంచి గుర్తింపు దక్కించుకుంది. ఇంకా పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ కారణంగా టాలీవుడ్‌కి దూరం అయింది. ఈమె కెరీర్ ఖతం అనుకున్న సమయంలో అనూహ్యంగా అదృష్టం కొద్దీ కోలీవుడ్, బాలీవుడ్ నుంచి ఆఫర్లు దక్కాయి. ఆ ఆఫర్లతో రెండేళ్లుగా కెరీర్‌ను నెట్టుకు వస్తున్న ఈ అమ్మడు మరో ఏడాది పాటు ప్రస్తుతం చేస్తున్న సినిమాలతో ముందుకు సాగే అవకాశాలు ఉన్నాయి. కానీ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు హిట్ అయితేనే ఫ్యూచర్ ఉంటుంది. అందుకే రాబోయే ఏడాది కాలంలో వచ్చే సినిమాలు పూజా హెగ్డేకు అత్యంత కీలకం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆ సినిమాలు హిట్ అయితేనే సౌత్, నార్త్‌లో ఈమె జోరు కొనసాగే అవకాశాలు ఉంటాయి. కనుక ఆ సినిమాల ఫలితాలు ఏంటో చూడాలి.

# టాలీవుడ్ వదల్లేకపోతున్న బేబమ్మ..?



ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి తెలుగులో చివరగా శర్వానంద్ తో మనమే సినిమా చేసింది. ఆ సినిమా కూడా అమ్మడిని హిట్ ట్రాక్ లోకి తెస్తుందని ఆశించగా అది మిస్ ఫైర్ అయ్యింది. సినిమా ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఐతే తెలుగులో ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కృతి శెట్టి ఇక్కడ టాప్ హీరోయిన్ గా కొన్నాళ్లు కెరీర్ సాగిస్తుందని అనుకున్నారు. ఉప్పెన, శ్యాం సింగ రాయ్, బంగార్రాజు ఈ 3 సినిమాలతో సక్సెస్ అందుకున్న కృతి ఆ తర్వాత హిట్ అన్న మాటకి దూరమైంది. వరుస సినిమాలు చేసినా అమ్మడికి ఏమాత్రం లక్ కలిసి రాలేదు. తెలుగులో ఇక కుదరదని ఫిక్సై తమిళ్ లో ప్రయత్నాలు మొదలు పెట్టింది కృతి శెట్టి అక్కడ తను చేస్తున్న రెండు సినిమాలు రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. ఇక మలయాళంలో కూడా కృతి శెట్టి ఏ.ఆర్.ఎం చేసినా అది అక్కడ పర్వాలేదు అనిపించుకుంది కానీ మిగతా భాషల్లో సరిగా ఆడలేదు. సినిమాలు లేక అమ్మడు ఈమధ్య ఎక్కువగా ఫోటో షూట్స్ మీద పడింది. మొదట్లో గ్లామర్ షో విషయంలో కాస్త మొహమాట పడిన బేబమ్మ ఇప్పుడు స్లీవ్ లెస్ ఫోజులతో కిక్ ఎక్కిస్తుంది. తెలుగులో ఆఫర్లు రాకపోయినా సరే కృతి శెట్టి తెలుగు పరిశ్రమ మీద ఆశలు వదులుకోవట్లేదు. ఇప్పటికీ ఇక్కడ ఎలాంటి చిన్న ఛాన్స్ అయినా రాకపోతుందా అన్నట్టుగా ఎదురుచూస్తుంది. ఉప్పెనతో యూత్ ఆడియన్స్ లో ఒక క్రేజ్ ఏర్పరచుకున్న కృతి శెట్టి తను తర్వాత చేసిన సినిమాల్లో ఒకే తరహా పాత్రలు చేయడం వల్ల ఆమె వెనకబడింది. ఐతే కృతి శెట్టి తిరిగి ఫాంలోకి రావాలంటే మరో ఉప్పెన లాంటి సినిమా పడాలి. అలాంటి సినిమా కోసమే అమ్మడు ఎదురుచూస్తుంది. ఆ రేంజ్ హిట్ సినిమా ఒకటి పడితే మాత్రం మళ్లీ కృతి శెట్టి కెరీర్ గాడిన పడే అవకాశం ఉంటుంది. మరి అలాంటి హిట్ ఇచ్చే దర్శకుడు ఎవరన్నది తెలియాల్సి ఉంది. కృతి శెట్టి తమిళ్ లో చేస్తున్న జినీ, ఎల్.ఐ.కె సినిమాలు సక్సెస్ అయితే మాత్రం అమ్మడు అక్కడ కాస్త బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. బేబమ్మని మళ్లీ తిరిగి ఫాంలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నా అలాంటి సినిమా ఒకటి పడితే కానీ అది సాధ్యపడదని తెలుస్తుంది.

# 'కల్కి' సీక్వెల్‌లో దీపిక.. కొత్త అప్డేట్ ఏంటంటే?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి 2898 ఏడీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. మైథలాజికల్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ గా గత ఏడాది విడుదలైన ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఓ రేంజ్ లో వసూళ్లను రాబట్టింది. వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వనీదత్ భారీ బడ్జెట్ తో నిర్మించగా, అగ్ర నటులు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా, కమల్ హాసన్ సుప్రీం యాస్కిన్ గా కనిపించి ఆకట్టుకున్నారు. దేవరకొండ, దుల్కర్ సల్మాన్ సహా పలువురు అతిథి పాత్రలతో అలరించారు. బాలీవుడ్ స్టార్ హీరో దీపిక పదుకొణె ఫిమేల్ లీడ్ లో నటించారు. బౌంటీ ఫైటర్ భైరవగా అలరించిన ప్రభాస్.. చివర్లో కర్ణుడిగా కనిపించి పార్ట్-2పై భారీ అంచనాలు క్రియేట్ చేశారు. దీంతో సీక్వెల్ కోసం ఇప్పుడు వెయిట్ చేస్తున్నారు. అయితే సీక్వెల్ కు సంబంధించి 30 శాతం షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయిపోవడం విశేషం. పార్ట్-1 చిత్రీకరణ జరుగుతున్న సమయంలో దాన్ని పూర్తి చేశారు మేకర్స్. ఇప్పుడు రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ చేయనున్నారు. అయితే సీక్వెల్ లో కూడా దీపికా పదుకొణె నటిస్తున్నట్లు ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. కానీ కొద్ది రోజులుగా మాత్రం కల్కి-2 నుంచి తప్పించారని సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారీ డిమాండ్ల వల్ల ఆమెను మేకర్స్ తప్పించినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పుడు ఆ వార్తలు రూమర్లేనని తెలుస్తోంది. దీపికను కల్కి మేకర్స్ తొలగించలేదని సమాచారం. కల్కి -2లో దీపిక కీలక పాత్ర పోషిస్తుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. సీక్వెల్ లో కూడా ఆమె తన యాక్టింగ్ తో ఆకట్టుకోనుందట. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో వస్తున్న రూమర్స్ కు చెక్ పెట్టినట్లు అయ్యింది. 2026లో కల్కి సీక్వెల్ రిలీజ్ అవ్వనుందని టాక్. రెండో పార్ట్ లో కమల్ హాసన్ రోల్ కు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. ప్రభాస్ , కమల్ హాసన్ ల మధ్య సన్నివేశాలు ఉంటాయని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. దీపికా పదుకొణె రోల్ కు కూడా ప్రాధాన్యం ఉంటుందని స్టోరీ బట్టి తెలుస్తోంది. మరి మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM